బ్రిడ్జి పనుల్లో వేగం పెంచండి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 27: రూ.52 కోట్ల అంచనా వ్యయంతో మూసారాంబాగ్ వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తో పాటు జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేశ్, డీఈ రేణుక, ఏఈ ప్రశాంత్ తదితరులతో కలసి బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. బ్రిడ్జి నిర్మాణం జాప్యం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని ఆయన అన్నారు. పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మూసాంరాబాగ్ బ్రిడ్జ్ పనుల పురోగతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డిగ్రీ గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలని వినతి

ముషీరాబాద్, జూన్ 27: రాష్ట్రంలో పని చేస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చరర్లను 2024-25 సంవత్సరానికిగాను కొనసాగించాలని కోరుతూ తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరం ప్రతినిధులు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుద్రా వెంకటేశంను కలిసి వినతిపత్రం అందచేశారు. టీడీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చింతర కిశోర్‌కుమార్, ప్రతినిధులు భార్గవిగౌడ్, ధనలక్ష్మి విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి తమ సమస్యలను వివరించారు. కాంట్రాక్టు, తాత్కాలిక పద్ధతిన ఎంపిపైన గెస్ట్ లెక్చరర్లను 2024-25 వరకు కొనసాగించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిమెమో జారీ చేసినందున తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 135 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న 1940 మంది అధ్యాపకులను కొనసాగిస్తూ విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరారు.

బోనాల ఉత్సవ కమిటీకి సభ్యుల పేర్లు సిఫార్సు

మెహిదీపట్నం, జూన్ 27 : గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో నెలరోజుల పాటు జరిగే ఆషాఢ బోనాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాల కమిటీని నియమించడానికి 14 మంది సభ్యుల పేర్లను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాదాయ శాఖకు సిఫార్సు చేశారు. ఈ మేరకు గురువారం పేర్లను ఖరారు చేయగా పోలీస్ విచారణ అనంతరం అధికారికంగా ప్రకటించనున్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్, గోల్కొండ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఈ కమిటీలో సభ్యులుగా కొనసాగుతారు. శుక్రవారం ఈ కమిటీని అధికారికంగా ప్రకటించనున్నారు.

డయల్ యువర్ డీఎం..

కాచిగూడ, జూన్ 27 : ప్రయాణికుల సమస్యలు పరిష్కరించేందుకు నేడు(శుక్రవారం)మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు సమస్యలు, సందేహాలు ఉంటే 900 0406069 నంబర్‌కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌నాయకులు

అబిడ్స్, జూన్ 27 : రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు పాటు పడ్తామని బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎంకె బద్రుద్దీన్ అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బి. లక్ష్మారెడ్డి నేతృత్వంలో ఆయన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. సీఎంగా పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటు పడడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని వివరించారు.


కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకుడు ఎం.కె. బద్రుద్దీన్, ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి

అదేవిధంగా గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా మాజీ సీఎం కేసీఆర్‌ను కలిశారు. నాయకులు అశీష్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కోటి శైలేశ్ కురుమ, జగపతి సాయి తదితరులు కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో స్వచ్ఛ భారత్

గోల్కొండ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంఓ శ్రీనివాస్ రావులు డాక్టర్‌లు, సిబ్బందితో కలిసి పరిసరాలు శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా పేర్కొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 27

దివ్యాంగుల పిల్లలకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న రమణాచారి తదితరులు

దివ్యాంగుల హక్కుల అమలుకు కృషి చేయాలి

తెలుగు యూనివర్సిటీ, జూన్ 27: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల హక్కుల అమలుకు కృషి చేయాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ 144వ జయంతి వేడుకలను గురువారం రెడ్‌హిల్స్‌లోని రమణాచారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం దివ్యాంగుల పిల్లలకు నోటు పుస్తకాలను రమణాచారి పంపిణీ చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ మాజీ చైర్మన్ సాయిబాబా, మాజీ కార్పొరేటర్ బాల రాజుగౌడ్, దివ్యాంగుల నాయకులు పి. శ్రీనివాస్, ఎం రవీందర్, శంకర్, పి. శీను, గోవింద రాజు, క్రాంతి, మరియమ్మ, గంగమ్మ, అనిల్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అజరామరం నాటకం..

రవీంద్రభారతి, జూన్ 27: ప్రతి నెలా నాటకం – రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కళావర్షిణి హైదరాబాద్ వారి సమర్పణలో గురువారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో మూల కథ ఆసం శ్రీనివాస్‌రావు, దర్శకత్వం జెట్టి హరిబాబు వహించిన అజరామరం నాటకాన్ని రసరంజని కళాకారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నాటకం సారంశం సృష్టిలో ప్రాణికోటి ఉద్భవించిన మరుక్షణం ప్రేమ, త్యాగం అనేవి పుట్టుకొచ్చాయి. ప్రాణకోటి తమ జీవనప్రయాణంలో గాడి తప్పినా ప్రేమ, త్యాగం మాత్రం తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం జరుగుతూనే ఉంది. ఎక్కడయితే పవిత్రమైన ప్రేమ ఉంటుందో అక్కడ త్యాగం త్యాగం చేస్తూనే ఉంటుంది. ఈ సృష్టికర్త అనంత ప్రాణకోటికి అందించిన వరాలే ప్రేమ, త్యాగం ఈ కథ సారాశం. ఈ కార్యక్రమంలో మోహన్‌సేనాపతి, సురబి నాగరాజు, సోమయ్యచౌదరి, డా.శ్రీజ సాదినేని ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అజరామరం నాటకంలో కళాకారులు

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు..

చిక్కడపల్లి, జూన్ 27 : వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ సెంట్రల్ ఆపరేషన్ ఎస్ఈ పి. బ్రహ్మం అన్నారు. ఇందు కోసం కొత్తగా టీజీఏఐఎంస్ యాప్‌ను తీసుకొచ్చారు. గురువారం అశోక్ నగర్, గాంధీనగర్‌లో ప్రాంతాల్లో సర్వే పనులు ఆయన సైఫాబాద్ ఆపరేషన్ డీఈ హేమచందర్, ఇందిరాపార్క్ సబ్ డివిజన్ ఆపరేషన్ ఏడీఈ సయ్యద్ మగ్సూద్ అహ్మద్, అశోక్‌నగర ఏఈ ఆపరేషన్ జే.పవన్, గాంధీనగర్ ఏఈ డి.సుధామ, ఇందిరాపార్క్ ఏఈ ఎన్.శేఖర్ లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీజీఏఐఎంఎస్ యాప్ ద్వారా వినియోగదారులు ఫిర్యాదు చేస్తే వారి నివాస ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడానికి వీలు ఉంటుందనిఅన్నారు. సైఫాబాద్ డివిజన్‌లో దాదాపు 138 ఫీడర్లు ఉన్నాయని, వీటలో 11 కేవీ ఫీడర్లు యొక్క 40 ఫీడర్ల సర్వే పూర్తి అయ్యిందన్నారు.

వినియోగదారులతో మాట్లాడుతున్న పి. బ్రహ్మం

ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన పీవీ

ముషీరాబాద్, జూన్ 27: భారత్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశ ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా గురువారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాయకుడు సీహెచ్ త్రినాథరావు, పబ్బ వైకుంఠం, శ్రీధర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


పీవీ చిత్ర పటానికి నివాళులర్పించిన కాశీవిశ్వేశ్వరరావు

చాచా నెహ్రూ పార్కులో స్వచ్ఛత పక్వాడా

నేషనల్ సర్వే ఆఫీస్(ఎన్ఎస్ఎస్ఓ) హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం, భారత ప్రభుత్వగణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి నియోజకవర్గం మాసాబ్‌ట్యాంక్‌లోని చాచా నెహ్రూ పార్కులో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ఓప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి.సతీశ్ పాల్గొని సిబ్బంది, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. డిప్యూటీ డైరెక్టర్ శివపార్వతిరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ జయరాం, గురుస్వామి, రమేష్, విజయ, ప్రమోద్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 27

బీఆర్ అంబేద్కర్ కళాశాలలకు ఉత్తమ ర్యాంక్‌లు

చిక్కడపల్లి, జూన్ 27 : మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి స్థాపించిన బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ విద్యాసంస్థలకు ఇండియా టూడే ప్రకటించిన ర్యాంకింగ్‌లో రాష్ట్రంలో రెండో స్థానం లభించిందని కళాశాల డైరెక్టర్ రిషికాంత్ తెలిపారు. గురువారం అంబేద్కర్ కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా టుడే ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో బెస్ట్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ లా కాలేజీ రెండో స్థానం, నేషనల్ లెవల్ 65 ర్యాంక్ సాధించిందని వివరించారు. దేశ వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలోని వసతులు, టీచింగ్, చదువుకునే వాతావరణం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఇండియా టుడే సంస్థ ర్యాంకులు ప్రకటిచిందని తెలిపారు. ప్రధాన కాలేజీల కేటగిరిల్లో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధిచిందని పేర్కొన్నారు. ఇందులో బీఏ, బీఎస్‌సీ, బీకాం, బీబీఏ తదితర కోర్సులల్లో అంబేద్కర్ విద్యాంస్థలు మంచి ర్యాంకులు పొందాయన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సాయం

చెక్కును అందజేస్తున్న యుజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి, జూన్ 27 : కల్వకుర్తి గుడి తండా గ్రామపంచాయతిలో వెలిసిన ఉనసతి సీతమ్మ వారి దేవాలయం పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ రూ.1,01116 ఆర్థిక సాయకం అందజేశారు. బాగ్‌లింగంపల్లి లంబాడి తండా బస్తీలో గురువారం దీనికి సంబంధించిన చెక్కును ముఠా జయసింహ బస్తీ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, బస్తీ వాసులకు అందజేశారు. ఈ సందర్భంగా జయసింహా మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బబ్లూ, రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, లంబాడి తండా నాయకులు సోమ్లనాయక్, నారాయణనాయక్, దేవేందర్‌నాయక్, హోభానాయక్, నందునాయక్, రవి, గోవిందనాయక్ పాల్గొన్నారు.

వ్యాపార ధోరణులపై జాతీయ సదస్సు

కాచిగూడ, జూన్ 27: మార్వాడి శిక్ష సమితి, రామ్‌నాథ్ గుల్జారీలాల్ కేడియా కాలేజీ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సహకారంతో ఈ నెల 28, 29 తేదీలలో కాచిగూడలోని కేడియా కళాశాలలో భవిష్యత్ వ్యాపార ధోరణులు-అత్యాధునిక ఆవిష్కరణలపై నేడు, రేపు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు మార్వాడి శిక్ష సమితి అధ్యక్షుడు కమల్ నారాయణ్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ సీఏ ఎస్.బి. కబ్రా, డైరెక్టర్ రిసెర్చ్ ప్రొఫెసర్ వందన సాంబ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి మఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు.

సన్మానం

గోల్కొండ ఆషాఢ బోనాలను ఘనంగా జరుపుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గోల్కొండ బోనాల ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కాంత అరవింద్ మహేశ్‌కుమార్ గురువారం ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. బోనాల నిర్వహణలో సహాయసహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరెళ్ల జగదీశ్‌యాదవ్, మాతంగి రమేశ్, కాంత సచిన్, గరిశె కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 27

వాహనాల తనిఖీలు..

కాచిగూడ,జూన్ 27: నింబోలి అడ్డా ప్రాంతంలో బుధవారం రాత్రి వాహనల తనిఖీలు నిర్వహించారు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్, ఎస్సైలు పి.రవికుమార్, హెచ్.నరేశ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల గుర్తింపు కార్డులను, వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో 27 ద్విచక్ర వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అడ్మిన్ ఎస్సై మాట్లాడుతూ.. ఈ లాంటి కార్యక్రమాలతో వ్యక్తులను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా అదుపు చేయవచ్చని, అదే విధంగా పోలీసులు పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

● మంత్రి సీతక్క

రవీంద్రభారతి, జూన్ 27 : విద్యార్థులు కష్టపడి చదువుకొని ర్యాంకులు సాధించి ఉన్నత చదువుల్లో రాణించాలని పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అమితాబ్ ఆదరణ విద్యాలయం 20వ వార్షికోత్సవాలు రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతక్క విచ్చేసి పది, ఇంటర్, డిగ్రీలో మెరిట్ సాధించిన 10 మంది విద్యార్థులకు రూ.25వేల చొప్పున స్కాలర్ షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ విద్యాలయ విద్యార్థులను, మెనేజ్‌మెంట్‌ను అభినందిస్తూ మరిన్నీ వార్షికోత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జె.మాధవరావు, డా.ధర్మయ్య, డా.మాధవి, పూజ, డా.ఆనందరావు, జైపాల్‌రెడ్డి తదితరులు వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సీతక్క, విద్యాలయ చైర్మన్ జె.మాధవరావు

జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్వాన్ ఎమ్మెల్యే

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమితులైన అమ్రపాలిని శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చర్చించారు. అదే విధంగా విద్యుత్‌శాఖ ఎండీ ముషారఫ్ ఫారుఖీతో, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంత్‌లతో కూడా ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ కలిసి పలు అంశాలపై చర్చించారు.

– మెహిదీపట్నం, జూన్ 27

చెట్లకొమ్మల తొలగింపు

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాగ్‌అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ముందు వీధిలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి చెట్లకొమ్మలను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బందితో పాటు బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, శ్రీకాంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, జూన్ 27

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌నను కలిసిన ఎమ్మెల్సీ

వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనిని ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్ కలిసి ఆదిబట్ల శ్మశానవాటిక కూల్చివేత గురించి చర్చించారు. జీహెచ్ఎంసీ అధికారులు గ్రేవ్‌యార్డ్‌ను కూల్చివేశారని వివరించారు. హజ్ హౌస్ భవనంలో మల్లెపల్లి మజ్లిస్ పార్టీ నాయకులు జాఫర్ ఖాన్, మాజీ కార్పొరేటర్‌లతో సమీక్ష జరిపారు.

– అబిడ్స్, జూన్ 27

ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పనకు కృషి

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. అహ్మద్‌నగర్ ఫస్ట్‌లాన్సర్‌లో ఉన్న బాలికల ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 27

మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి శిక్షణ దోహదం

మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఎ. పావని

చిక్కడపల్లి, జూన్ 27 : మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో దోహం చేస్తున్నాయని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని వీవీ గిరినగర్ కమ్యూనిటీ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైస్, వీవీ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆమె గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో రెండు బ్యాచ్‌లు పూర్తి అయి మూడవ బ్యాంచ్ ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. మహిళలకోసం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, శిక్షణ ఇస్తున్న టీచర్ లలిత, బీజేపీ నాయకులు విజలక్ష్మి, సాయికుమార్, ఆనంద్‌రావు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE AT: SHADNAGAR
I.□.N□. 166 OF 2024
IN
O.S. NO: 298 OF 2020
BETWEEN:
L.Venugopal Reddy ...Petitioner
And
P. Ravinder Reddy & Others ...Respondents
To,
SHANTIDWEEP KUTIR PVT. LTD.,Regd. Office: Plot No. 148, HMT,Sathavahana Nagar, Hyderabad-500072.Rep. by its Director, SMT. APARNA CHALAGULLA, W/o. CH. Vamsi Krishna,Aged about 36 years, R/o. Villa No. 5-A,Lalitha Bloom Field, Khajaguda, Golkonda, Hyderabad - 500 008.
Sri L.Venugopal Reddy filed a suit OS.298 of 2020 against you for Specific Performance Etc. The notices were sent to you several times were returned as unserved. On our application, the Hon'ble Court was pleased to order publication in the news paper and it is posted on 09.07.2024 for your appearance. Therefore you are hereby directed to appear on 09.07.2024 at 10- 30 A.M before the Hon'ble Addl Junior Civil Judge Shadnagar either in person or through counsel. If you fail to appear before the Hon'ble Court on the above said date you will be set exparte and the matter will be decided against you.
By the orders of the Hon'ble Addl Junior Civil Judge.
B. JAGAN MOHAN REDDY
ADVOCATE
Rythu Colony, SHADNAGAR,
Ph: 08548-252855, Cell: 9392610671